

16న పెన్షన్ సాధన కోసం ర్యాలీ

నవతెలంగాణ - మహబూబ్ నగర్

ఉద్యోగుల జీవనం మరణ సమస్య అయిన పాత పెన్షన్ విధానాన్ని సాధించుకునేందుకు ఏప్రిల్ 16వ తేదీన భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. జిల్లాలో ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ ని విజయ వంతం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, విజయ్ కుమార్, అడ్వైసర్స్ గోవర్ధన చారీ, వెంకటయ్య గౌడ్, వెంకటేష్, జిల్లా ప్రధాన బాధ్యులు కొండల్ రావు, రాఘవేందర్ రెడ్డి, గంగయ్య,శ్రీధర్, రాజేష్, పాండు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తాం: జడ్పీటీసీ

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే నిధులతో బోర్ డ్రిల్లింగ్ పనులను టీసీ కాలనీలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వేసవికాలంలోతాగునీటి సమస్య పరిష్కారానికి బోరు మోటార్లను ఏర్పాటు చేశామని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలితా చెన్నారెడ్డి,వార్డ్ మెంబర్లు,సీనియర్ నాయకులురాజ్ కుమార్ రెడ్డి,కాశీనాథ్ రెడ్డి, డీలర్అంజిలయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందని పథకాలు ?

- పాలమూరులో కానరాని ప్రధానమంత్రి ఆవాజ్ యోజన
- 8 ఏండ్లు గా నిర్మాణానికి నోచుకోని ఇల్లు
- చెంచులు , దళిత గిరిజనులు నోచుకొని కేంద్ర సంక్షేమ పథకాలు
- ఏడు దశాబ్దాల కాలంలోనూ.... పేదలకు అందని రాజ్యాంగ ఫలాలు
- గృహ నిర్మాణం కోసం రాష్ట్రం రూ. 5 లక్షలు, కేంద్రం 10 లక్షలు ఇవ్వాలి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

2022 చివరి నాటికి ప్రతి పేదోడికి సొంతింటి కల సాకారం చేస్తామని హామీ ఇచ్చారు. నిరుపేదలంతా ఈపథకానికి అర్హులేనని చెప్పింది. కేంద్ర ప్రభుత్వ అంచనాలు ప్రణాళికలు బాగానే ఉన్నాయి. వీటిని అమలు చేయడంలోనూ... వైఫల్యం చెందుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీలు 5.40 లక్షల మంది సొంతిళ్లు లేనివారు ఉన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, చెంచులు పూరిగుడిసెలు, కాశ గడ్డితో వేసు కున్న పాకల్లో నివసిస్తున్నారు. కేంద్రం యోచిస్తున్న ఆవాజ్ యోజన పథకం అమలవుతే... లక్షలాది మంది సొంతింటి కల నెరవేరుతోంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి అనేక వాగ్దానాలు చేసింది. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామన్నారు. నల్లధనం వెలికి తీసి ప్రతి భారతీయుని ఖాతాలో రూ.15లక్షలు వేస్తామని చెప్పారు. ప్రజలను ఆర్థికంగా ఎదిగించడానికి చేయాల్సిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాటు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన ద్వారా 2022 నాటికి ప్రతి పేదోడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వీటిలో ఏ ఒక్క హామీ నెరవేర లేదు.

ఆవాసాలు లేని వారు ఐదు లక్షలు

ఉమ్మడి జిల్లాలో దళిత గిరిజనులు ఎజెన్సీలో నివసిస్తున్న వారికి సొంతిళ్లు లేవు. ముఖ్యంగా నల్లమల ఎజెన్సీలో 70 చెంచు పెంటల్లో 7వేల మంది నివసిస్తున్నారు. వీరిలో ఎవ్వరికీ సొంత ఇల్లు లేవు. వీరంతా కాశ, అడవిఆకలతో తయారు చేసుకున్న గుడిసెల్లో ఉంటున్నారు. అమ్రబాద్ మండలం అప్పాపూర్ పెంటలో 23 గుడిసెలు ఉన్నాయి. ఒక్కరికైనా పక్కా ఇల్లు నిర్మాణం చేయలేదు.లక్ష్మిపల్లి, నార్లపూర్, సార్లపల్లి పెంటల్లోనూ.. ఇదే పరిస్థితి నెలకొంది. గిరిజనులయిన లంబాడీలు, ఎరుకల వారి పరిస్థితి ఇలాగే ఉంది. వీరిలో ఎవరికి సొంతంటి కల నెరవేర్చలేదు. కడ్తాల్ మండల పరిధిలోని చెంచుపెంటలో బాయమ్మ చెంచు మహిళకు సొంత ఇల్లు లేక బట్టలతో తయారు చేసుకున్న పూరిగుడెసెలో

> సొంతింటి కల నెరవేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకాన్ని తీసుకొచ్చింది. మారు మూల గ్రామాలు, ఎజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న పేదలు గూడు లేక ఇబ్బందులు పడరాదనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. జాగా ఉంటే కేంద్రం నిధులు ఇస్తుందని చెప్పారు. 2015లో ప్రధానిమోడీ ఆవాజ్‌యోజన పథకాన్ని ప్రకటించారు. ప్రకటన చేసి 8 ఏళ్లవుతున్నా... నేటికి ఒక్క ఇల్లయినా...నిర్మాణం చేయలేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది పూరిగుడిసెల్లోనే జీవనం సాగిస్తున్నారు.

ఉంటున్నారు. ఇది చూసిన ప్రముఖ ఎన్ఆర్ఐ ఆమెకు పక్కా ఇంటి నిర్మాణం సహాయ సహకారాలు అందజేశారు. ఇటువంటి కుటుంబాలు అనేకం. నారాయణపేట, మక్తల్, కోస్గి మండలాల పరిధిలో పెంకు, రాతి, కాశతో తయారు చేసిన ఇంట్లోనే ఉంటున్నారు. కేంద్రం స్పందించి వెంటనేయ పేదలకు ఇంటి కల నెరవేరేలా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు నాయకులు కోరుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి. కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం 5 లక్షలు ఇచ్చి పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలి. ప్రభుత్వం వెంటనే సొంతింటి కల నెరవేర్చడానికి కృషి చేయాలి. లేనిచో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.

ఎండి జబ్బార్
సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. ముఖ్యంగా సొంతింటి కోసం మూడు లక్షలు ఖర్చు చేస్తామన్నారు. 2022 చివరిలోగా ప్రతి ఒక్కరికి సొంతి ఇల్లు ఉండేలా చూస్తా మన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. లేనిచో ప్రజలు తగిన బద్ది చెబుతారు.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,
ఐక్యత పౌండేషన్ చైర్మన్

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి :జడ్పీటీసీ



నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు,ఎంపీటీసీ గోపాల్ సీనియర్ నాయకులు రాజ్ కుమార్ రెడ్డి,వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనకి చేసిన మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ నరసింహ తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది అందరితో వారి విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన దరఖాస్తుదారుని స్వీకరించే విధానం అడిగి తెలుసుకున్నారు. రికార్డులని పరిశీలించారు. కోర్టులో ఏమైనా సిసి నెంబర్స్ పెండింగ్లో ఉంటే త్వరగా తెప్పించుకొని కేసులను పెండింగ్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కేసుల రికార్డ్స్ గురించి ఆన్లైన్లో ఎలా పొందుపరుస్తున్నారని ప్రత్యక్షంగా పరిశీలించారు. పెండింగ్ లేకుండా ఆన్లైన్లో అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో మోసాలు,బాల్య వివాహాలు, అమ్మాయిల వేధింపుల గురించి అవగాహన చేసి ప్రజలను చైతన్య పరచాలని సిబ్బందికి తెలిపారు. ఎస్పీ వెనకాల డీఎస్పీ పి మహేష్, సీఐ రాజేశ్వర్ గౌడ్ ఉన్నారు. మహమ్మదాబాద్ ఎస్ఐ సైదయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉలేమాల సమస్యలపై హోంమంత్రికి వినతి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం ఇమామ్, మౌజమ్, ఉలేమాలు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని జమాతుల్ ఉలేమా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు రహమాన్ సోఫీ కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ తో కలిసి ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లో హెూం మంత్రి మహమూద్ అలీకి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. గత కొంత కాలంగా ఇమామ్, మౌజమ్, ఉలేమాలు తమ గౌరవ వేతనాలు అందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మంత్రికి వివరించామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు కాపాడాలని, వక్ఫ్ భూమును అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం ఖలీల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రహీం, జమాతే ఉలేమా కార్యదర్శి ఇస్మాయిల్, సభ్యులు అహ్మద్, ముస్లిం మైనారిటీలు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు అధికారులు ఇస్తాను సారం

- మండల సభలో సభ్యుల వెల్లడి



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో కరెంటు అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని లైన్లో ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆరోపించారు. మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ బాలరాజ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు పలు అంశాలను సభ దృష్టికి తీసుకొచ్చారు .అంగన్వాడి అధికారులు గ్రామాలలో ప్రజా ప్రతినిధులకు తెలవకుండా కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు సక్రమంగా పెట్టాలన్నారు. అలాగే ఫారెస్ట్ అధికారులు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని అన్నారు. నర్సరీలు చెట్ల పెంపకం తదితర విషయాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. గ్రామాలలో విద్యా వ్యవస్థ పటిష్టం కోసం ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాల బిల్డింగులు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఆట స్థలాలను త్వరగా గుర్తించండి గ్రామాల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ,చైర్మన్ వెంకటయ్య, వైస్ ఎంపీపీ లక్ష్మీ ,మోహన్ఎం పీడీవో ధనుంజయ గౌడ్ ,ఈవోపీఆర్డి వెంకట్ రెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ మన్నాన్ ,ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ యుగంలో సాహిత్యానికి ఆదరణ

- వచ్చే ఏడాది కళాభారతిలో పుస్తకాల ప్రదర్శన
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మన సమాజంలో ప్రతి మనిషిని సన్మార్గంలో నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ మైదానంలో ఏర్పాటు చేసిన నవ తెలంగాణ పబ్లిషర్స్ బుక్ హౌస్‌ను ఆయన ప్రారంభించారు. నవతెలంగాణ జనరల్ మేనేజర్ వాసు ఉమ్మడి జిల్లా మేనేజర్ ఎం కార్తీక్ ప్రాంతీయ ప్రతినిధి పరిపూర్ణం



స్వాగతం పలకగా నవ తెలంగాణ పబ్లిషర్స్ బుక్ హౌస్‌ను మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు ప్రతి మనిషి అతివేగంగా ప్రయాణిస్తూ ఆలోచింపజేస్తున్న డిజిటల్ యుగంలోనూ సాహితీ రంగానికి ఎంతో ఆదరణ ఉందన్నారు. ఎందరో మహనీయులు జీవిత చరిత్రలు జ్యోతిరావు పూలే లాంటి సాహితి వేతలను గుర్తుకు తీసుకు వచ్చేవి ఒక్క పుస్తకాలు మాత్రమే అన్నారు. ఎంతటి చెడ్డవారినైనా పుస్తక జ్ఞానం ద్వారా మార్పు తీసుకురావచ్చని వారు తెలిపారు. పుస్తకాలకు సాహిత్యానికి ఆదరణ లేదు అంటూ చర్చ జరుగుతున్న ఈ రోజులలో నవ తెలంగాణ యజమాన్యం ఇలాంటి పుస్తక సాహిత్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి ప్రదర్శించడం వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మంత్రి తెలిపారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో అనేక అభివద్ధి పనులు వేగంగా జరుగుతున్న ఈ ఇక్కడ చిన్న స్థలంలో నవ తెలంగాణ పుస్తక ప్రదర్శన నిర్వహించుకుంటున్నారని వచ్చే ఏడాది నాటికి కళాభారతిని పూర్తి చేసి అందులోని పెద్ద ఎత్తున పుస్తక ప్రదర్శన నిర్వహించ డానికి అవకాశం ఇస్తామని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తున్న నవ తెలంగాణ పత్రిక యజమాన్యానికి మా ప్రభుత్వం తరఫున ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిఏ రాములు సీనియర్ నాయకులు కే.గోపాల్ నల్లవెల్లి కురుమూర్తి ,చంద్రకాంత్ రాజు కుమార్, డెస్క్ ఇంచార్జి భాస్కర్, విలేకరి జనార్ధన్, తెలంగాణ పబ్లిషర్స్ బుక్ హౌస్ ఇంచార్జి సతీష్ , డివిజన్ ఇంచార్జులు, తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిప్రదాత పూలే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిప్రదాత పూలే, సమాజంలోని ప్రతి ఒక్కరు మహాత్మా జ్యోతిరావు బాపులే ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం అయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్టులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.భారత దేశంలో రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు రావడానికి మూలకారకుడు మహాత్మ జ్యోతిబాపూలే అని మంత్రి అన్నారు. సాహూ మహారాజు తర్వాత రిజర్వేషన్ల అంశాన్ని బలంగా తీసుకువచ్చి అంబేద్కర్ తన రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించేందుకు మూలం జ్యోతిబాపూలే అయ్యారని అన్నారు. అట్టడుగు వర్గాల వారు రిజర్వేషన్ల ద్వారా మాత్రమే సంపన్న వర్గాలకు సమానంగా రాగలుగుతారని ,అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించినప్పుడే ఇది సాధ్యమవుతుందన్న మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మ జ్యోతిబాపూలే పేరుతో స్కాలర్షిప్లను, హాస్టలను, ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని ,అంతకుముందు రాష్ట్రంలో ఉన్న హాస్టళ్ల అత్యంత దయనీయంగా ఉండేవని, అలాంటిది ఇప్పుడు ఎంతో నాణ్యతతో మహాత్మ జ్యోతిబాపూలే హాస్టళ్ల నడుస్తున్నాయని, రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయిలో 1000 గురుకులాలు ఏర్పాటు చేశామని, విదేశీ విద్యకు 20 లక్షల రూపాయలు జ్యోతిబాపూలే పేరుతో ఖర్చు చేస్తున్నామని ,దేశంలో 80 కోట్ల బీసీ జనాభా ఉండగా, బీసీ మంత్రిత్వ శాఖ లేదని, అదే విధంగా నిధులు లేవని అన్నారు. కొన్ని పథకాలలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్యంగా అట్లడుగున అణగారిన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ జాతులు ఉన్నత స్థాయిలో ఎదగాలని వారి పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించిన ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో సుమారు 6 కోట్ల రూపాయలవిలువైన ఆత్మగౌరవ భవనాలను నిర్మించుకునేందుకు స్థలాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే తరహాలో మహబూబ్ నగర్ జిల్లాలో సైతం ఆత్మగౌరవ భవనాలకి స్థలమిస్తున్నామని, దీంతోపాటు చాకలి అయిలమ్మ, దిడ్డి కొమరయ్య తదితరుల విగ్రహాలు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలో అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామని, బడుగు, బలహీన వర్గాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని కుల సంఘాలకు, కులాలకు చేయూతగా ఉంటుందని, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని ,భవిష్యత్తులో దళిత బంధం మాదిరి బీసీ బందు సైతం వస్తుందని, సబ్బండ వర్గాలకు చేయూతనివ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కులవత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత కూడా తమదేనని సమ సమాజం కోసం అలాగే అసమానత్వం పోయే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ,జిల్లా ఎస్పీ కే. నరసింహ ఆదనపు కలెక్టర్ కె. సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ కే.సి నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రహమాన్ ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిర, కౌన్సిలర్లు రామ్ లక్ష్మణ్, తిరుమల వెంకటేష్, షబ్బీర్, బీసీ సంఘం నాయకులు ప్రేమ్ సాగర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలనుసీఐటీయే రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ముందుగా పూలే చిత్రపటానికి సీఐటీయూ సీనియర్ నాయకులు రైతు సంఘం జిల్లా నాయకులు ఏ రాములు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అన్నారు జ్యోతిరావు గోవిందరావు పూలే కుమారుడు ఈయన 1927 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించాడు. నాటిఫిస్వారాజుల దగ్గర జ్యోతిరావు కుటుంబం పూలమాలలు కట్టి అమ్మే వృత్తికి కొనసాగించేవారున్నారు కారణంగా జ్యోతిరావు పూలే వాళ్లకి పూలే అనే పేరు వచ్చింది అన్నారు. వెనుకబడిన నిరంతరం పోరాటం చేసిన మహనీయుడన్నారు. మనువాద కులాధిపత్యానికి వ్యతిరేకంగా సామాజిక సమానత్వ సమ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాటం కొనసాగించిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని అన్నారు. శూద్రులు అతిశూద్రులపై అగ్రవర్ణాల ఆధిపత్యం వారు కొనసాగిస్తున్న దురాక్రమములకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి మెజార్టీగా ఉన్న నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడి విముక్తి నుంచి రైతుల కూలీల చైతన్యం చేసేందుకు ఎన్నో సామాజిక సమానత్వ హక్కుల పోరాటాలు నిర్వహించిన సాంఘిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు ప్రపంచంలో ఎక్కడా లేని కృత్రిమ కుల వ్యవస్థను సృష్టించి మెజార్టీ అనగారిన వర్గాలను సామాజికంగా ఆర్థికంగా పనిచివేసిన స్వార్థపర వర్గాల దోపిడిని జీవితాంతం వ్యతిరేకించి పోరాడిన గొప్పయోధుడని అన్నారు రాబోయే కాలంలో కుల పీడన దోపిడీ విముక్తి సమ సమాజ నిర్మాణం కోసం అనగారిన వర్గాలు పేదలు ఐక్య పోరాటాలు కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బొల్లె చంద్రకాంత్ సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న కెవిపిఎస్ నాయకులు అది విష్ణు, శ్రీనివాసులు హమాలి యూనియన్ నాయకులు కృష్ణయ్య, కేశవులు భగవంతు ఆంజనేయులు తిరుపతయ్య దస్తగిరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ : మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల హక్కులు,మహిళ అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘసంస్కర్త అని,సమాజంలో కులపరమైన వివక్షలు,అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడాని ఈసందర్భంగా వారు కొనియాడారు.కార్యక్రమంలోజడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,ఎంపీటీసీబాలయ్య, సీనియర్ నాయకులు రాజ్ కుమార్ రెడ్డి,నగేష్,గిరమోని శ్రీనివాస్,బంటునర్సప్ప గిరమోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి ఘనంగా నిర్వహించారు అన్ని గ్రామపంచాయతీలో జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయా గ్రామాల సర్పంచులు ఘనంగా నివాళులు అర్పించారు ఇబ్రహీం బాదులో ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు వాసు పలువురు పాల్గొని జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘసంస్కర్త ఉద్యమ నాయకుడు మొదటి మహాత్ముడు స్త్రీ జనోద్ధారకుడు అయినా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కురుమూర్తి గౌడ్ కృష్ణయ్య నారాయణరెడ్డి పలువురు పాల్గొన్నారు

బాలానగర్ : బాలానగర్ బాయ్స్ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలను బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించి మరియు సహెూపాధ్యాయులు శ్రీయదేష్ పట్నం చెన్నయ్య, చంద్రకాంత్, ప్రభాకర్ శర్మ, శ్రీధర్ ఉపాధ్యాయులు సీతమ్మ, పద్మా వతి, యాదమ్మ గిరిజ ప్రసన్నలక్ష్మి. బన్నమ్మ జై మెర్సి హుండా మేడం రాములు కుమార్ పాల్గొన్నారు.

మిడ్జిల్ : మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అని జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయం మహాత్మ జ్యోతిరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బరిగెల బుచ్చయ్య, , వాడ్యాల ఎంపీటీసీ సుదర్శన్,వార్డు సభ్యులు, గోపాల్,వెంకట్ రెడ్డి ముదిరాజ్,సీనియర్ నాయకులు దాన్నేలు, బాలయ్య,వెంకటయ్య, అల్వాల్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ,బీసీ నాయకులు, రాజేష్, లింగం,శ్రీను, పల్లె తిరుపతి,ఆంజనేయులు, జంగయ్య, మల్లేష్, జగన్ గౌడ్,జగదీష్,నాయకులు, వెంకటయ్య,దేవరాజ్,ప్రతాప్, శ్రీను,మహేష్, మల్లేష్, సురేష్,ఆంజనేయులు,రాము తదితరులు పాల్గొన్నారు.





6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు

నవతెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో మహనీయుల జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ ఆరవ తేదీ నుండి 14 వరకు సామాజిక న్యాయవారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి కురుమూర్తి అన్నారు మంగళవారం భూత్పూర్ మండలం కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన పటానికి పూలమాలవేసి కార్మికులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు వి.కురుమూర్తి మాట్లాడుతూ దళితులు,గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కులవివక్షతలకు వ్యతిరేకంగా పోరాడరన్నారు. ప్రజా సంఘాలకు అండగా కార్మిక వర్గం నిలవాలని విరివిగా సంఘీభావ నిధుని సేకరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఉద్యోగులు కార్మికులంతా సామాజిక ఉద్యమాలకు సంఘీభావంగా నిధినిచ్చి ఆర్థికంగా హార్దికంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూడు రెట్లు హింస ఈ కాలంలో పెరిగింది. మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లో ఉనా పట్టణంలో ఆవు మాంసము వొలుస్తూన్నారని నెపం మోపి నలుగురు దళిత యువకులను చెట్టుకు కట్టేసి కొట్టారు. ఒక దళితుడు గుర్రం ఎక్కాడని కింద పడేసి కొట్టి చంపారు.యూపీలో ఒక దళిత యువతిని అత్రాస్ లో గ్యాంగ్ రేప్ చేసి నాలుక కోసి నడుములు విరిచిన పోలీసు స్టేషన్లో ఫిర్యాదు కూడా తీసుకోలేదు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణిస్తే ఆ శవాన్ని కూడా కుటుంబానికి ఇవ్వలేదన్నారు. జ్యోతిరావు పూలే తన జీవితాంతము సమానత్వము సామాజిక న్యాయము కోసం కుల నిర్మూలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేశారన్నారు. అందుకోసమే ఆయన సామాజిక న్యాయము సమానత్వము కోసం నిరంతరం పోరాడారు. సామాజిక న్యాయం అంటే జనాభా ప్రాతిపదికన వారికి బడ్జెట్ కేటాయింపులు చేయాలని, రిజర్వేషన్స్ హక్కులు కల్పించాలని, ఎన్నికల్లో సమానత్వం పాటించాలని నిరంతరం పోరాడాడు. సమానత్వం అంటే మనుషులను మనుషులుగా చూడడమే అన్నారు. మనుషులను పశువులుగా చూడడం కాదు. మాట్లాడని పశువులను మనుషుల కంటే ఎక్కువగా ప్రాధాన్య ఇచ్చి సిగ్గు లజ్జా వదిలి పశువులకు సేవ చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి పరివారం 3వేల సంవత్సరాల క్రితం ఉన్న మనువాదాన్ని తీసుకొచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్థానంలో మనువాదాన్ని తీసుకురావడం సిగ్గుచేటైన విషయం అన్నారు. దీనికోసం నిరంతరము జ్యోతిరావు పూలే పోరాడాడు. 1848లో బడుగు బలహీన వర్గాలకు మహిళలకు దళితులకు మైనార్టీలకు పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించడం గొప్ప విషయం అని అభినందించారు. ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అంటే ఆయన ఆశయాన్ని ముందరకి తీసు పోవడమే మన ముందున్న కర్తవ్యం అని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ భూతుపూర్ మండలం అధ్యక్ష కార్యదర్శి మైబు, జి.నారాయణ, రమేష్,నాగన్న,రాఘవేందర్ సేవ్య రాములు మేరమ్మ, పాల్గొన్నారు



శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ పై పాలకమండలి తీర్మానం



కొత్తకోట : కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకమండలి సభ్యులు పాల్గొని అన్ని వార్డులలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడానికి ప్రత్యేక తీర్మానం చేసి ఆమోదించారు. మంగళవారం దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాల మేరకు మున్సిపల్ పాలకమండలి సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సు ఖే షి నీ విశ్వేశ్వర్ సభాధ్యక్షతన సమావేశమై శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ పై తీర్మానం చేశారు. అంతకంటే ముందు జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ రెవెన్యూ అధికారి రమేష్ నాయక్, మున్సిపల్ ఏఈ చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండారెడ్డి, పద్మ అయ్యన్న, ఖాజ మైనోద్దీన్, చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి, ఎరుకలి తిరుపతయ్య, నారాయణమ్మ సబిరెడ్డి వెంకట్ రెడ్డి, చీర్ల నాగన్న సాగర్, జేఎం మిషేక్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, సుజాత అద్వాని శ్రీను, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, హరితహారం ఉద్యోగి కృపయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఆర్‌పై శిక్షణ

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో గుండెను పునర్జీవనం చేసే ప్రక్రియ సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ మంగళవారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అన్ని శాఖల ఉద్యోగస్తు లందరూ రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ, పలు శాఖలు అధికారులు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు ప్రస్తుత పరిస్థితుల్లో గుండెపోటుఅన్ని వయసుల వారికి అన్ని సమయంలో రావడం జరుగుతుందని, ఆ సమయంలో ఏం చేయాలని విషయంపై గుండెను పునర్జీవం చేసే ప్రక్రియ సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



చిన్నంబావి : మండల కేంద్రంలో మంగళవారం టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చెల్లా వెంకట్రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు.. మండల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆత్మీయ సమ్మేళనం ముఖ్య ఉద్దేశం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను తీర్చేందుకే ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 ఏళ్ల పాలన చేసి అవినీతికి పాల్పడ్డారే తప్ప ఎలాంటి అభివృద్ధికి కొల్లాపూర్ నియోజక వర్గం నోచుకోలేదని అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలో సమీకృత భవనాల కొరకు నాలుగు కోట్ల నర సాంక్షన్ చేయించిన ఘనత తమదేనని అన్నారు చిన్నంబావి నుంచి కాశిరెడ్డి వాగు మీదుగా రెండు కోట్లన్నర మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. మారుమూల ప్రాంతమైన వెలగొండ రోడ్డు నుండి మియాపూర్ తండా వరకు రోడ్డు మంజూరు చేయించడం జరిగిందన్నారు. దగడపల్లి నుంచి తూము కుంటకు నాలుగు కోట్లు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రానికి పీహెచ్సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. శ్రీశైలం నిర్వాసితులకు ఇచ్చిన హామీ ఫాలో అప్ చేస్తా ఉన్నాను సమస్య కూడా నా దృష్టిలో ఉంది ఆ సమస్య క్లియర్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కిషన్ నాయక్ ఎంపీపీ సోమేశ్వరమ్మ జడ్పిటిసి వెంకటరమణమ్మ ఈదన్న యాదవ్ గోవింద శ్రీధర్ రెడ్డి పల్లె మద్దిలేటి రైతు సమన్వయ సమితి మధు నాయుడు సింగిల్ విండో చైర్మన్ బీ. నరసింహారెడ్డి ,తగరం లక్ష్మి , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, చిన్నారెడ్డి శ్రీధర్ రెడ్డి , రాజేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల టీఆర్ఎస్ కార్యకర్తలు , యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్వరాల్లో 'కంటివెలుగు' ప్రారంభం

వీపనగండ్ల : మండలంలోని కల్వరాళ్ల గ్రామంలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని మండల స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి గ్రామ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబలికేంద్రం పారంభం



పానగల్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి గ్రామాల్లో అంబలి కేంద్రాలు, చలివే ంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మండ లం లోని తెల్ల రాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాల్యా నా యక్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. సర్పంచ్ సహకారంతో అంబలి కేంద్రాన్ని తండాలో ఏర్పాటు చేశామన్నారు. తండాలో గత 20 సంవత్సరాల నుంచి తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అం బలి కేంద్రం ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రతి గ్రామాల్లో అమ్మలి కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఉపా ధి కూలీలు పనిచేసే ప్రదేశంలో కూలీలకు ఇబ్బంది లేకుండా చలివేంద్రం వసతులు కల్పించాలన్నారు. అంబలి కేంద్రం ఏర్పాటు చేసిన గిరిజన సం ఘంను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, ఉప సర్పంచ్ బుజ్జమ్మ , గ్రామ కార్యదర్శి నర్మదా , తెలంగాణ గిరి జన సంఘం జిల్లా నాయకులు బాబు నాయక్, నాగ్యనాయక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సాయి లీల, ఐద్వా సహకార్యదర్శి సాయిలీల, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ పాల్గొన్నారు.

టీసేవ్ లోగో ఆవిష్కరణ

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో వైయస్సార్ తెలం గాణ పార్టీ షర్మిల ఆదేశాల మే రకు టీ సేవ్ లోగోను రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు, అసెంబ్లీ కోఆర్డినేటర్ బూజల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవరం ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే 196 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు తలకొండ మహేష్, ముమ్మడి చాణక్య, జిల్లా యూత్ అధ్యక్షులు, బొడ్డుపల్లి సతీష్ కుమార్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు, అవినాష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ అన్వర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు భాస్కర్, వనపర్తి మండల అధ్యక్షులు, కాంతయ్య, సీనియర్ నాయకులు రాజశేఖర్, కమ్మరి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

వనపర్తి రూరల్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వాల్ పోస్టర్లను కలెక్టర్ తేజస్‌నందులల్ పవర్, జిల్లా మెజిస్ట్రేట్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 14వ జరిగే అంబేద్కర్ ,132వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి జిల్లా ప్రజలు, అంబేద్కర్ వాదులు, దళితులు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గంధం లక్ష్మయ్య గుంటూరు రవి ప్రసాద్ కర్రొళ్ల శేఖర్ కురుమూర్తి మద్దిపల్లి రాములు స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ కేంద్రంలో గద్వాల శ్రీను తల్లి మంగళవారం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి ,ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివా సులు, గాండ్ల రఘు, మొబైల్ ఖాజా ,బుచ్చన్న, నిరంజన్ ,ఆరేపల్లి మహమూద్, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ తరలిన కార్యకర్తలు

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు సంగినేనిపల్లి, బొల్లారం, గోపాల్ దీన్నే, వల్లభాపురం పలు గ్రామాల నుంచి కొల్లాపూర్ లో మంగళవారం నిర్వహించే మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించే కార్యకర్తల సమ్మేళనానికి ఆయా గ్రామాల నుంచి సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు ద్విచక్రన వాహనాల్లో వాహనాలలో భారీగా మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, చక్రా వెంకటేష్ తరలి వెళ్లారు.

విప్లవమూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే

- ప్రజావాణికరుడు రాజారాం ప్రకాష్, జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు
- ఘనంగా జ్యోతిరావు పూలే 196వ జయంతి

నవ తెలంగాణ - వనపర్తి

సామాజిక విప్లవమూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సంఘ సంస్కర్త సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిబాపూలే 196వ జయంతి టీజేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం ప్రకాష్, మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ మన దేశంలోని కుల వ్యవస్థ పై ధ్వజమెత్తి కులాల దుమ్ముదులిపేసిన మొదటి ఉద్యమకారుడు జ్యోతిబాపూలే అని, కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించిన మహనీయుడాయన అని కొనియాడారు. అందరికీ సమన్యాయం కావాలని అందరికీ సమాన ప్రాతినిధ్యం కావాలని పూలే మహా ఉద్యమాన్ని మొదలు పెట్టిన సామాజిక చైతన్య మూర్తి పూలే అన్నారు. అనగారిన వర్గాల కోసం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన పూలే అణగారిన వర్గాల ఐక్యత అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడు బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త వితంతు వివాహం చేసి ఆశ్రయమిచ్చి న సంఘ సంస్కర్త, సామాజిక మతపరమైన సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ను విద్యారంగంలో గుర్తించి ఘనంగా బ్రిటిష్ వారితోఘన సత్కారం పొందిన బహుజన ప్రవక్త బడుగుల ఆశాజ్యోతి అన్నారు. నిమ్నకులాల వర్గాల వారికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మహిళలకు విద్యను అందించాలనే సదుద్దేశంతో తన భార్యకు విద్యాబుద్ధులు నేర్పి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా ,1848 సంవత్సరంలో బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప బహుజన చైతన్య ప్రవక్త పూలే మహనీయుల దంపతులు అని పొగిడారు. 1873 సంవత్సరంలో సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల నిర్మూలన దృక్పథానికి నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ కావలి బాలస్వామి నాయుడు బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు, కళాకారుడు నందిమల్ల దప్పు నాగ రాజు, వనపర్తి జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చీర్ల నాగేంద్రం, సాగర్ గాయకుడు జయరాములు, రజక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు బండలయ్య, మాదాసికురువ సంఘం రాష్ట్ర నాయకులు బెన్నీ వెంకటేష్, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు సత్యం చారి, మాధవాచారి శాలివాహన సంఘం వనపర్తి జిల్లా నాయకులు వెంకటయ్య శ్రీనివాసులు, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి,గంధం గట్టయ్య కళాకారుడు కృష్ణయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి

సామాజిక వర్గ పోరాటాల రథసారథిగా, విద్యా విస్తరణ కు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావ్ పూలే సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ ఎస్ వినయ్ కుమార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మండలం అంజనగిరి గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పూలె 197 వ జయంతిని యు.రాజు అధ్యక్షతన పూలె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ వినయ్ కుమార్, జబ్బార్, మాట్లాడుతూ పూలే 1827 ఎప్రిల్ 11 న మహారాష్ట్రలో జన్మించారన్నారు. కులాదిపత్యాన్ని నిర్మూలించడానికి అవిశ్రాంత పోరాటాన్ని కొనసాగిం చారన్నారు. శూద్రులపై అగ్రవర్ణాల వారు కొనసాగిస్తున్న దురాగతాలను నిరోధించడానికి సత్య సోధక్ సమాజ్ ను స్థాపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యు. రాజు తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు, అనిత, సాయమ్మ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

అక్షర ప్రదాత పూలే..

అక్షర ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే 196వ జయంతి ఉత్సవాలు సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహా త్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పుట్టాం జనేయులు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ రంగాల కార్మికులు పూలు వేసి నివాళులర్పించారు. సభకు గంధం మదన్ అధ్యక్ష వహించి నడిపారు. జయంతి సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ఈ జ్యోతిబాపూలే 196వ జయంతి సభ కు తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు బాలస్వామి, కోశాధికారి రాములు, నాగవరం హమాలీ యూనియన్ అధ్యక్షులు రాములు, వ్యవసాయ మార్కెట్ హమాలి యూనియన్ కార్యదర్శి ముంత రాములు , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి బాలరాజు, కుర్మయ్య,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

వనపర్తి రూరల్ :

భారత ప్రభుత్వం సామాజిక సంస్కర్త బహుజన సామాజిక ఉద్యమ నేత తత్వవే తాగిన జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాదర భాష అన్నారు. ఈ సందర్భంగా ఆయనచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక జీవనస్ఫూర్తిని వారసత్వంగా తీసుకొని సమకాలీన సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల సమస్యలకు పరిష్కారాలను వెతకడానికి సామాజిక అధ్యయనం ప్రతి వ్యక్తికి తప్పనిసరని అన్నారు.

ఘనంగా పూలే జయంతి

వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్,సర్పంచ్ మౌలాలీ పూలమాలవేసి నివాళులర్పించారు. బడుగు బల హీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు రామచంద్రయ్య గౌడ్. మీసాల మోహన్ , ధనుంజయుడు చిన్నారెడ్డి, రాజు, కుర్మయ్య , ఎస్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే..

పెబ్బేరు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అందే బాబన్న అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు పెబ్బేరు మధ్య సహకార సంఘం, జ్యోతిరావు పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందే బాబన్న షాద్నగర్ మాట్లాడుతూ ముదిరాజులకు చెరువులు ఉన్న వారికి సొసైటీలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం జరిగిందని అన్నారు. బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో సామాజికవేత్త అక్కమ్మ ఆధ్వర్యంలో కొత్త సుగుర్ గ్రామంలో సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు గోనెల బాలస్వామి ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు సింగనమొని చిన్న రాములు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పుట్ట బాలరాజు ముదిరాజ్, వనపర్తి టీడీపీ అధ్యక్షులు నందిమల్ల అశోక్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, గడ్డం బాలస్వామి, బీఎస్పీ నాయకులు ఘనపురం కృష్ణయ్య, టిడిపి నాయకులు రాజశేఖర్, శ్రీరంగాపురం ఎంపీటీసీ ఎల్ల స్వామి, ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు గోనెల భరత్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ మేకల కర్రస్వామి, గొడుగు శాంతన్న ముదిరాజ్, సోప్పరి బిచుపల్లి ముదిరాజ్ పెబ్బేరు మండలంలోని అన్ని మత్స్యకారుల సొసైటీల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు పూలే

పానగల్ : మాజిక విప్లవకారుడుగా మహాత్మా జ్యోతిరావు పులే ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యా నాయక్, ఐద్వా మహిళా సం ఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, సర్పంచ్ శాంతమ్మ మాట్లాడారు. ఆయన ఆశయాల సాధన కోసం పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు నాయక్, ఉప సర్పంచ్ బుజ్జమ్మ , గిరిజన సంఘం నాయకులు శివనాయక్ , గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ్లా నాయక్ , మహిళా సంఘం నాయకురాలు అనిత చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

చిన్నంబావి : మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి ఘనంగా పూలే సమాజంలోని అంటరానితనం తదిరత రుగ్మతలను పారద్రోలడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మ జ్యోతిబాపూలేని నేటి యువకులు ఆదర్శంగా తీసుకోవాలని బీఎస్పీ అసెంబ్లీ కార్యదర్శి బొల్లి కురుమయ్య అన్నారు. చిన్నంబావి చౌరస్తాలో మండల అధ్యక్షులు దేవని రాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.







చిన్నంబావిలో..



ఆత్మకూరులో..

అనంతరం ఆయన మాట్లాడుతూ కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు డాక్టర్ లక్ష్మీజి, పులి జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ చేయడం జరిగింది.బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడు బక్కి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేష్, బివిఎఫ్ మండల కన్వీనర్ సాయికుమార్. బాలు. విధాత. రవి బాలకృష్ణ .ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్య కోసం కృషి : సీపీఎం

ఆత్మకూర్ : అమరచింత పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ కుల మతాల కతీతంగా ప్రత్యక్ష పోరాటాలు రూపొందించి పోరాడారని ఆయన సేవలను కొనియాడారు. పూలే పేరుతో నోట్లను ముద్రించాలని డిమాండ్ చేశారు. భార్య సావిత్రిబాయి పుట్టినరోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బీ. వెంకటేష్, మండల కమిటీ సభ్యులు ఎస్ విజయ్ ,శ్యాంసుందర్, ఆటో వెంకటేష్, ఆటో వినోద్, మేస్త్రి శ్రీను, మోష, రాజు, వేణుగోపాల్ ,గోపి ,తదితరులు పాల్గొన్నారు.

తాహసీల్దార్ కార్యాలయంలో..

ఆత్మకూరు పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఆయన సేవలను కొని యాడారు. కార్యక్రమంలో తాహసీల్దార్ సింధుజ ,మండల గిర్దవర్లు జయమ్మ ,నర్సింలు ,సీనియర్ సహాయకులు రాజేంద్రప్రసాద్, సిబ్బంది భక్తరాజు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి

కొత్తకోట : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, తాహసీల్దార్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డేవిడ్ రాజ్, ప్రసాద్, మహేందర్, సంపత్, శ్రీను, కిరణ్, తిరుపతన్న గౌడ్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పోలీసన్న

కొత్తకోట : మన అనుకున్నోళ్లు ఆపదలో ఉన్నారంటే నాకెందుకులే అనుకునే ఈ పరిస్థితిలో .. ముక్కుమొఖం తెలియని ఓ మతిస్థిమితం లేని వ్యక్తిని ఆప్యాయంగా పల కరించి భోజనం పెట్టి మానవత్వాన్ని చాటి చెప్పాడు ఓ పోలీసన్న. కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో ఎండకు ఒక చెట్టు కింద మతిస్థిమితం లేక ఆకలితో అలమటిస్తున్న వ్యక్తిని కొత్తకోట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మాలిక్ నాయక్ టెన్త్ పరీక్షల సందర్భంగా గస్తీ కాస్తున్న నాయక్ ఆ వ్యక్తిని గుర్తించి ఆహారం అందించి ఆకలి తీర్చాడు. అతడు చేసిన మంచి పనికి సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తాయి. అక్కడున్న స్థానికులు కూడా పోలీసన్నాను అభినందించారు.



ఆర్థిక సాయం ..

పెబ్బేరు : నిరుపేద కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి రూ.5000/-లు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం మాజీ సర్పంచ్ సురేంద్ర గౌడ్ చేతుల మీదుగా నగదును అందించారు. పెబ్బేరు తోమాలపల్లి గ్రామంలో గుడిసె చెన్నమ్మ కిడ్నీ సమస్యతో సోమవారం ఉదయం 8 గంటలకు మృతి చెందింది. వీరికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో వీరి కుటుంబానికి ప్రభుత్వం నుం చి వచ్చే ఆర్థిక సహాయం అయిన వచ్చేటట్లు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాం గ్రెస్ ఉమ్మడి పెబ్బేరు శ్రీరంగాపురం మండల అధ్యక్షులు ఈం పాగ రాజ్ కుమార్, చిన్న గౌడు, వారితోపాటు తోమాలపల్లి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మన్యం,తోమాలపల్లి యూత్ అధ్యక్షులు శివకుమార్, చిన్న మాసన్న, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ రమేష్ కుమార్,కొనింటి రాములు, రవి, మేస్త్రి నాగన్న,అబ్దుల్లా, సిద్దు చెన్నయ్య పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ..

తోమలపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన గుడిసె చిన్నమ్మ కుటుంబాన్ని మండల టిఆర్ఎస్ నాయకులు పరామర్శించి పార్టీ తరఫున 22, 500ల నగదును అందించారు. మంత్రి నిరంజన్ రెడ్డి రూ. 5000తో పాటు సర్పంచ్ అరుణ మధు, ఎంపీటీసీ లావణ్య మొగులయ్య, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జెడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, నాయకులు ధర్మారెడ్డి, కృపాకర్ రెడ్డి, వీరస్వామి, తదితరులు మొత్తం 22వేల నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయం మంత్రి నిరంజన్ రెడ్డి అందిస్తారని వారు భరోసా ఇచ్చారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ జిల్లా
బుధవారం 12 ఏప్రిల్ 2023

ఉపాధి కూలీలకు భద్రత కల్పించాలి

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

జాతీయ ఉపాధి పథకం లో భాగంగా అన్ని గ్రామాలలోని కూలీలకు పనులు కలిపిస్తూ భద్రత కల్పించాలని డిఆర్‌డిఏఏవో కర్నాకర్ ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని లీడర్ ఛానల్ వద్ద జరుగుతున్న పనులను, ఆదిరాల గ్రామంలో ఫార్మేషన్ రోడ్డు పనులను అదేవిధంగా గంటరావ్ పల్లి పసుపుల గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను డిఆర్‌డిఎ ఏవో కర్నాకర్ పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనుల తీరుతెన్నెలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలం కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో పనులు కు వచ్చే ఉపాధి కూలీలు ఉదయం వేళలో త్వరగా వెళ్లాలని, ఉపాధి పనులకు వచ్చే కూలీలకు మంచినీటి సౌకర్యం, ఉపాధి పథకంలో చేపట్టిన పనులకు కొలతల ప్రకారం చేస్తే నే వేసవికాలం గిట్టుబాటు అవుతుందన్నారు.



ట్రాన్స్‌జెండర్లకు యూనిక్ ఐడీ కార్డుల అందజేత

కందనూలు :ట్రాన్స్‌జెండర్ (లింగమార్పిడి) లకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డులను మంగళవారం కలెక్టర్ ఉదయ్ కుమార్ తన చాంబర్లో 7 మంది ట్రాన్స్ జెండర్లకు అంద జేశారు. సాధికారత మంత్రిత్వశాఖ నిర్ణయించి నట్టు కలెక్టర్ తెలిపారు.ట్రాన్స్ జెండర్లకు యూనిక్ ఐడి కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు .సమాజంలో ఎలాంటి వివక్షకు గురి కాకుండా స్వయం శక్తితో రాణించేలా వారి వారి కులాల ఆధారంగా స్కిల్ డెవలప్మెంట్ తో జీవనోపాధి కల్పించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని టీయు వెంకటలక్ష్మి, సఖి కోఆర్డినేటర్ సునీత, ట్రాన్స్ జెండర్స్ మల్లికా మహాలక్ష్మి, సుజిత, రాములమ్మ నికిత,సాహి, ట్రాన్స్ జెండర్ ప్రాజెక్ట్ మేనేజర్ విజయలక్ష్మి, కౌన్సిలర్ పద్మ, నాయుడు పాల్గొన్నారు.

14న కవి సమ్మేళనం

కందనూలు : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం హనుమంతరావు కార్యదర్శి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ గ్రంధాలయ సంస్థ నందు కవి సమ్మేళనం నిర్వహించబడుతున్నట్టు జిల్లాలోని రచయితలు కవులు బుధవారం సాయంత్రం ఐదు గంటలకు పాల్గొనవలసిందిగా కోరారు. 13వ తేదీ జిల్లాలోని అన్ని పాఠశాలలలోనే విద్యార్థిని విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుంది. హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయబడుతుందని తెలిపారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

కందనూలు : సోషల్ పరీక్షతో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డిఈవో గోవిందరాజులు తెలిపారు.ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు నేటితో ప్రశాంతంగా ముగిశాయని డీఈవో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 61 పరీక్ష కేంద్రాల్లో 99.71శాతం విద్యార్థుల హాజరు శాతం నమోదయిందని తెలిపారు. ఆరు సబ్జెక్టుల వారీగా నిర్వహించిన పరీక్షల్లో ఇప్పటివరకు జిల్లాలో ఒక విద్యార్థిని డిబార్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక ఇన్విజిలేటర్ తోపాటు ఇద్దరు వైద్య ఆరోగ్య సిబ్బందిని సెల్ ఫోన్ తో పరీక్షల విధులకు హాజరైన కారణంగా సస్పెన్షన్ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను పకడ్బందీగా అమలు చేసి పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు వెళ్లకుండా విధులు నిర్వహించారని పోలీస్ శాఖ ఎస్పీకి డిఈఓ గోవిందరాజులు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి ఎస్ఏ-2 పరీక్షలు

కందనూలు : జిల్లాలో ఈనెల 12 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఏ 2 (సంగ్రహణాత్మక)పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పై తరగతి లకు ప్రమోట్ చేసేందుకు రాత పరీక్షలు ఎస్ఏ1,2 పరీక్ష ఎంతగానో దోహదం చేయనున్నాయి. జిల్లావ్యాప్తంగా 1097 ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఈ పరీక్షలను కచ్చితంగా నిర్వహించాలని డీఈవో గోవిందరాజులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లోని మొత్తం 1,08,610 మందికి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.పరీక్షల సమయం ..ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు ఉదయం 9:30 నుంచి 12:30 గంటల వరకు, ఆరవ తరగతి నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు, 8 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఆయా పరీక్ష తేదీల్లో సమయాలను నిర్వహించనున్నారు. మొదటి లాంగ్వేజ్ 12వ తేదీ పరీక్షకు సమయాల్లో మార్పు చేశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి :మండలం పరిధిలోని స్వగ్రామమైన ముష్టిపల్లి గ్రామానికి చెందిన మండ్ల వారి విన్నపం మేరకు వారి ఆరాధ్యదైవం రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలకు 10,000/-రూపాయల ఆర్థిక సహాయం టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు గ్రామ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య చేతుల మీదగా మండ్ల వారి కుల పెద్దలకు మంగళవారం చింతలపల్లి జగదీశ్వరరావు ఆదేశాల మేరకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల కుర్మయ్య ,ఉపసర్పంచ్ శివతేజ ,మండల కో ఆప్షన్ ఎండి బాలపీరు ,వార్డు మెంబర్ పరుశరాముడు,మాల మహానాడు మండల అధ్యక్షుడు చినమాల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పంటలకు మద్దతు ధర నిర్ణయించాలి

కొల్లాపూర్ : రైతుల పంటలకు మద్దతు ధర నిర్ణయించి పార్ల మెంటులో చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బి బాల పీర్ అన్నారు. మంగళవారం అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం కొల్లాపూర్ మండల కేంద్రంలో జరిగింది తెలంగాణ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి బాల పీర్ రైతు సంఘం జెండాను ఆవిష్క రించారు. కార్యక్రమంలో మాదస్వామి, రామయ్య ,వెంకటేశు, రాములు ,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో భాగ్యలక్ష్మి కాంస్య

నవతెలంగాణ -కందనూలు

అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బెంగుళూరు లోని కంటిర్వా స్టేడియంలో నిన్న జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ -3 పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల గ్రామానికి చెందిన దొంతు మల్లయ్య - రాములమ్మ ల కూతురు దొంతు భాగ్యలక్ష్మి మహిళల 800 మీ, పరుగు పందెంలో (2:15:40 సె) తో కాంస్య పతకం సాధించింది.నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన భాగ్యలక్ష్మి భవిష్యత్తులో ఒలంపిక్స్ లో పాల్గొని పథకాలు సాధించాలని ఆయన కోరారు . భాగ్యలక్ష్మి సాధించిన ఘనత పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, సంయుక్త కార్యదర్శి పరశురాం, కోశాధికారి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతియాదవ్ సంయుక్త కార్యదర్శులు పస్పుల పరుశరాముడు,పి.అంజయ్య, కొర్ర రాములు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ,శివకుమార్ శ్రీకాంత్,శేఖర్, విష్ణు, హైమావతి వ్యాయామఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ - తాడూర్

ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దని ,బీఆర్ఎస్ పార్టీకే వచ్చా ఎన్నికల్లో పట్టం కట్టాలని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ మహాలక్ష్మి కాటన్ మిల్లులో నిర్వహించిన బి ఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,ఎంపీ రాములు మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీలు మాయ మాటలు చెప్పి ఎన్నో సంవత్సరాలుగా పరిపాలించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించడం బాధ్యత టిఆర్ఎస్ పార్టీ నడిపిస్తుందని అన్నారు. కెసిఆర్ తెలంగాణ సంక్షేమ పథకాలను. యా వత్తు దేశం మొత్తం కోరుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి బైకాని శ్రీనివాస్ యాదవ్ ఎం జె ఆర్ టెస్ట్ చైర్మన్ మర్రి జమున గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు ఎంపీపీ శ్రీదేవి పార్టీ అధ్యక్షులు యారా రమేష్ గడ్డం మాసన్న పర్వతాలు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

రైతుల పంటలకు మద్దతు ధర నిర్ణయించాలి

నవ తెలంగాణ- కందనూలు

అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయం దగ్గర తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ 1936వ సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు గౌడు జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్ బాలరాజు ప్రజాసంఘాల నాయకులు జిఎంపిఎస్ జిల్లా నాయకులు బి చంద్రమౌళి సిఐటియు జిల్లా నాయకులు వి పర్వతాలు అశోక్ సత్యం రైతులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే



కందనూలులో..

నవ తెలంగాణ- కందనూలు

మహాత్మ జ్యోతిబాపూలే మహిళా విద్యకు చేసిన కషి మరువలేనిదని నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బి.శాంత కుమారి అన్నారు.సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 197 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్ లతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిలోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బి శాంత కుమారి అన్నారు. కలెక్టర్ పి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.....సామాజిక సంస్కరణలకు నాందికర్త మానవ హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు సామాజికవేత్త ఆధునిక యుగవైతాళికుడు, సమన్వయ సత్య యోధుడు మహాత్మ జ్యోతిరావ్ గోవింద్ పూలే అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్ బీసీ సంఘాల నాయకులు రమాకాంత్ రావు కుడికిల్ల శీను కుమ్మరి రఘుబాబు అరవింద చారి. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీధర్ జి, డిఎంహెచ్వో సుధాకర్ లాల్, డిపిఆర్ఓ సీతారాం, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వార్డెన్ శ్రీరాములు, చిలకమ్మా, రమేష్, నరేందర్ రెడ్డి, జయశంకర్ వివిధ బిసి కుల సంఘాల నాయకులు వార్డెన్లు పాల్గొన్నారు.

కందనూలు : హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవిత కాలమంతా నిమ్న కులాల అభివృద్ధి కోసం వారి చైతన్యం కోసం సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి దళిత పిల్లలకు అక్షర జ్ఞానం నేర్పించిన మహోన్నత నాయకుడని కొనియాడారు మనుధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అన్నారు ప్రస్తుతం నేటి సమాజంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలకు తూట్లు పొడుస్తూ మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొచ్చి కులం పేరు మీద మతాల పేరు మీద రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు జయ రామచంద్ర రెడ్డి ,జిల్లా కార్యదర్శి శ్రీధర్ వెంకటశెట్టి, లక్ష్మణస్వామి, కృష్ణయ్య వెంకటరెడ్డి, బాలస్వామి, ప్రభాకర్, పాండు పాండురంగయ్య బాలస్వామి వెంకటరాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు టీచర్ నిరంజన్ కోట విజయ్ సంక్షేమ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ కాల నిరంజన్ మేష లక్ష్మయ్య ఎం వెంకటేష్ సుధాకర్ నరసింహ నాగోజి మల్లేష్ గౌడ్ తిరుపతయ్య పాల్గొన్నారు.

కందనూలు: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా ఉభయ కమ్యూనిస్టుల పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు, సిపిఐ రాష్ట్ర నాయకులు వార్ల వెంకటయ్యలు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు సమసమాజ స్థాపనకు కృషి చేసినటువంటి వ్యక్తి మహాత్మ జ్యోతి బాపు పూలే అని ఆయన జయంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. జ్యోతిరావు పూలే ఈ సమాజంలో ఉన్నటువంటి నిశ్చలమెట్ల కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ,కే గీత సిపిఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య ,సిపిఎం జిల్లా నాయకులు శ్రీనివాసులు ,పొదిల రామయ్య ,కొంపల్లి అశోక్, గోవి, చారి, కురుమయ్య నరసింహ స్వామి, శేఖర్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : బలహీన వర్గాల బాంధవుడు, సమసమాజ నిర్మాణ కృషివలుడు,భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత,వెనకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా సేవలందించిన మహనీయులు జ్యోతిరావు పూలే వంగూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వంగూరు మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో బండపల్లి బాలస్వామి అమాలి సంఘం అధ్యక్షుడు గెలవయ్య సాయిలు బాల నారాయణ గెలవయ్య మల్లేష్ బాలస్వామి కృష్ణయ్య మల్లయ్య ఉన్నారు.

కొల్లాపూర్ : సామాజిక విప్లవకారుడు మాహాత్మజ్యోతిరావు పూలే సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.ఈశ్వర్ అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని సిఐటియు ఆధ్వర్యంలోజ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు, హమాలీ సంఘం నాయకులుసంగం, రామస్వామి. అంజి. వెంకటయ్య. శేఖర్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ :జ్యోతిరావు పూలే గొప్ప సమాజ సంస్కర్త, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం మరియు మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తిని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు క్రాంతి కుమార్ అన్నారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ అచ్చంపేట పాఠశాలలో మంగళవారం నాడు జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పాఠశాల బందం మిర్యాల సుధాకరయ్యా, ఇందిరమ్మ, రామకృష్ణ, లావణ్య, స్వప్న, గౌసియా, ఉదయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం దగ్గర సామాజిక విప్లవకారుడు సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి196వ జయంతి ఉత్సవాలు కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ హనుమంతు పూలమాల వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ఎస్ తరుణ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు యాదగిరి, గోపాల్, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు ఎల్ల గౌడు, వెంకటస్వామి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ :ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్రాబాద్ యందు మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే 196 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అధ్యాపకులు మహాత్మ జ్యోతిబాపూలే గారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే గోపాల్, ఏ చంద్రయ్య, కే రాధ, ఏ. సుష్మ, రమేష్ ఆంజనేయులు, ఎస్. మల్లయ్య , మధుసూదన్ అధ్యాపకేతర బృందం ఎం రామకృష్ణ, కృష్ణ, రాఘవేందర్ రెడ్డి, గణేష్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలకపల్లి : సామాజిక విప్లవకారుడు సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే సమాజానికి అందించిన ఆదర్శ ఆశయాలను కొనసాగిద్దామని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే 196వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుమిత్ర బాలయ్య ఎంపీటీసీ ఆర్ రమేష్, సింగల్ వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, వార్డు సభ్యులు రామకృష్ణ ,మాజీ ఉప సర్పంచ్ ఎం బాలగౌడ్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కొమ్ము అనిల్, ప్రధాన కార్యదర్శి పరమేష్, మహేష్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

బిజినేపల్లి : బడుగు బలహీన వర్గాల బతుకుల్లో మార్పు రావాలంటే బ్రహ్మణవాదం పోయి బహుజనవాదం రావాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మత్స్యకార సహకార సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల అల్లోజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముద్దం పులేందర్ రెడ్డి, శాయిన్ పల్లి సర్పంచ్ అవంతి శంకర్, ఉపసర్పంచ్ మిద్దె రాములు, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు రఘుబాబు. మాదాసి కురువ సంఘ రాష్ట్ర నాయకుడు బంగారి పర్వతాలు, ఎమార్పీఎస్ జిల్లా నాయకుడు కరిగళ దశరథం, అడ్వకేట్ తిరుపతయ్య, బత్తుల వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ చెన్నయ్య, మస్కూరి బంగారయ్య, సిద్దుల శివ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : జ్యోతిరావు పూలే జీవిత కాలమంతా నిమ్న కులాల అభివృద్ధి, వారి చైతన్యం కోసం పాటుపడిన మహనీయుడని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కాశన్న యాదవ్ లు అన్నారు.



మంగళవారం నాడు అచ్చంపేట పట్టణంలో ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మహాత్మ జ్యోతి రావు పూలే 196 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు గోపాల్, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ పాల్గొన్నారు.

తాడూర్ : మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతి వేడుకలను బీఎస్పీ, బీసీ పొలిటికల్ జేఏసీ వివిధ పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం స్వేరో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ తాడూర్ మండల కేంద్రం లో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు బొందల లక్ష్మణ్ ,తాలూకా ప్రధానకార్యదర్శి కోట్ర బాలు మల్లేష్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు యువజన సంఘ నాయకులు సంఘ నాయకులు పాల్గొన్నారు .

వంగూరు : బలహీన వర్గాల బాంధవుడు, సమసమాజ నిర్మాణ కషివలుడు,భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత,వెనకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా సేవలందించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని సర్పంచ్ అక్కి లావణ్య అన్నారు. వంగూరు మండల కేంద్రంతో పాటు పలుచోట్ల జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్మద ఎస్పై కురుమూర్తి, గౌడ్ ,జనార్దన్, శివ రాములు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మీసాల స్వామి, నిరంజన్, జంగయ్య ,రామస్వామి శ్రీను, కృష్ణ,రమేష్,శివశంకర్,చంద్రశేఖర్, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

తిమ్మాజీపేట : భారతీయ సామాజిక కార్యకర్త, కుల రహిత సమాజానికి కషి చేసిన సంఘ సంస్కర్తగా, తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతరావు పూలే అని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి యుటిఎఫ్ మండల శాఖ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల ప్రజాప్రతినిధులు నాయకులను యుటిఎఫ్ మండల శాఖ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఎంపీటీసీ లీలావతి జిల్లా మార్కెట్ డైరెక్టర్ కవిత నాయకులు వెంకటేష్, లింగం, యుటిఎఫ్ నాయకులు ఎండి నసిర్ ,ఎం శ్రీనివాస్, ఎండి సమీర్ ,ఏ లక్ష్మణ్ ,శ్రీనివాస్, నవీన్ కుమార్ ,లక్ష్మీకాంత్ తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మహిళా అభ్యుదయ వాది, మహిళల చదువు కోసం తపించిన సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎం శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలు సంఘాల నాయకులు జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కష్ణయ్య సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ విష్ణువర్ధన్ రావు, సిబ్బంది పులే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు తిరుపతయ్య, పెద్ద కార్ పాముల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,మాల మహానాడు ఉపాధ్యక్షుడు తగిలి వెంకటస్వామి, వరోజు నరేంద్ర చారి, బిజెపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జలాల శివుడు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కొల్లే ఈశ్వర్, గడ్డికోపుల సింగోటి, ఎమ్మార్వో సిబ్బంది ఆర్ఐలు శివన్న గౌడ్, వెంకటేష్, మల్లేష్ నాయుడు ,జ్ఞానేశ్వర్ మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్‌లో..



పెద్దకొత్తపల్లిలో..





తాదురులో..



పెంట్లవల్లిలో..

దళితుల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి : కేవీపీఎస్

నవతెలంగాణ- తెలకపల్లి



మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో దళితులకు ఇండ్లు లేని వారికి ఇండ్లసలాల కు పట్టాలివ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న అన్నారు. మంగళవారం తాళ్లపల్లి గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాలలో గుడిసెలు వేసుకొని నిరసన చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ 1983లో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రభుత్వం కాలంలో దళితులకు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వము ఏర్పాటు చేసిన స్థలంలో కొంత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. మిగిలిన 1000 గజాల స్థలంలో ఖాళీగా ఉండటం వలన ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇస్తామన్నా డబల్ బెడ్ రూమ్ కోసం ఇస్తానన్న మూడు లక్షల రూపాయలను 5 లక్షల వరకు పెంచాలని కోరారు. ప్రభుత్వం స్థలంలో నిరుపేదలను గుర్తించి పట్టాలి ఇవ్వాలని కోరారు తాళ్లపల్లి గ్రామంలో రాజకీయాల అతీతంగా నిరుపేదలను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపాస్ లక్ష్మణ్ ,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్, బాబు సీఐటీయూ సీనియర్ నాయకులు ఎం విజయ్ గౌడ్, లబ్ధిదారులు మాజీ ఎంపీపీ రాములు నరసింహ, నిరంజన్, జంగయ్య, రమేష్ చంద్రయ్య, బుచ్చయ్య మహిళలు దళితులు పాల్గొన్నారు

రక్తహీనత కేసులను పూర్తిగా తొలగించడానికి వైద్య ఆరోగ్య శాఖ

నవ తెలంగాణ- కందనూలు

జిల్లాలో రక్తహీనత కేసులను పూర్తిగా తొలగించడానికి వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ అధికారులు సమన్వయం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో రక్త హీనత నివారణ చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేక ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు మూలకారణం రక్తహీనత ప్రధానమని చెప్పారు. ఈ రక్తహీనత సమస్యను ఉమ్మడిగా కలిసి పనిచేసి జిల్లా నుండి రక్తహీనత సమస్యను పారద్రోలవచ్చని తెలియజేసారు. దీనికొఱకు ముందుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న కౌమారదశ పిల్లలకు వైద్య శాఖ ద్వారా రక్త పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. అనంతరం గుర్తించిన పిల్లలకు పౌష్టికాహారం అందించి అవసరమైతే వైద్యం చేయించి రక్తహీనత ను పోగొట్టడం అన్నారు. అదేవిధంగా ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న 175 మంది స్యాం, 612 మ్యాం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎన్.ఆర్.సికి పంపడం లేదా హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రికి పంపించి వైద్యం చేయించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, జిల్లా వైద్య అధికారి డా. సుధాకర్ లాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్ రావు, డిఓఓ కృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సిడిపిఓలు, పాల్గొన్నారు.

ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామీణ అభివద్ధి, వ్యవసాయం, విద్యా మరియు వైద్యం వివిధ అంశాల పై జరిగిన జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశం లో ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాల ప్రగతిని వినిపించారు జడ్పీ చైర్ పర్సన్ శాంత కుమారి రవీందర్ అధ్యక్షతన జరిగిన రెండవ స్థాయి సంఘం గ్రామీణాభివద్ధి జిల్లా పరిధిలోని అన్ని గ్రామాలలో హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ జడ్పిటిసి లు గౌరమ్మ,హరిచరణ్ రెడ్డి,రాంబాబు, నేజమ్మ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పది తరగతి మూల్యాంకనం రేట్లు పెంచాలి

నవ తెలంగాణ - కందనూలు

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఈ సంవత్సరం పదవ తరగతికి చెందిన 11 పేపర్లను ఆరు పేపర్లకు కుదించి పరీక్షలు నిర్వహించారు. గత సంవత్సరం ఒక్కో పేపరు 40 మార్కులకు నిర్వహించి మూలంకనానికి పది రూపాయలు చెల్లించారు. ఇప్పుడు 80 మార్కుల ఓకే పేపర్ మూల్యాంకనం రేటు పది రూపాయలు గానే ఉంది. 40 మార్కుల పేపర్ 80 మార్కుల ఒకే పేపర్ గా నిర్వహించినందుకు మూల్యాంకన రేటు ఇంటర్ మాదిరిగా 28 రూపాయలు పెంచాలని ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిళ్ల సుదర్శన్ సంఘం మురళి ప్రభుత్వాన్ని కోరారు

హైటెక్ మొక్కజొన్నతో అధిక దిగుబడులు

నవతెలంగాణ -కందనూలు

హైటెక్ కంపెనీకి చెందిన 5106 మొక్కజొన్న వంగడంతో అధిక లాభాలు అర్జించవచ్చని ఆ కంపెనీ అధికారి ఖాజా మొహమ్మద్ అలీ అన్నారు. సోమవారం బిజినేపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో రైతు జే.కష్ణయ్య పండించిన హైటెక్ 5106 క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా రైతు జే.కష్ణయ్య మాట్లాడుతూ హైటెక్ కంపెనీకి చెందిన మొక్కజొన్నలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించగలిగామన్నారు. రైతు కష్ణయ్య పండించిన మొక్కజొన్న పంటను పరిశీలించగా వారికి కంపెనీ ప్రతినిధి ఖాజా మొహమ్మద్ అలీ అవగాహన కల్పించారు.క్షేత్ర ప్రదర్శన తో రైతులు సంతప్తి వ్యక్తం చేశారు.

విద్యుత్ షాక్ తో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- తెలకపల్లి

విద్యుత్ షాక్ గురై వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొమ్ము వెంకటేష్ మంగళవారం గ్రామంలో కూలి పని కోసం వెళ్ళగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే 108 అత్యవసర వాహనంలో చికిత్స నిమిత్తం అతనిని నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు వారు తెలిపారు . చికిత్స పొందుతున్న బాధితున్ని ఎంపీపీ కొమ్ము మధు, బి ఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్ లు పరామర్శించినట్లు వారు తెలిపారు.

సంక్షేమ పథకాలు పేదలకు వరం : ఎమ్మెల్యే



ఊట్కూర్/మక్తల్ : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం అని ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నిడు గుర్తికి చెందిన శంకరమ్మకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 23,500లు, మక్తల్ మండలం కాచ్‌వార్ గ్రామానికి చెందిన వీ.సాయిబన్నకు రూ.60,000/- చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామలింగం, సత్య రెడ్డి పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాల విద్యార్థినికి రాష్ట్రపతి ప్రశంసా



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ దీప్తి రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.ఎస్.వీ రవి ప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిఫ్ 2023 ఫైన్ పేరిట, సామాజిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, విద్యార్థుల పరిశోధనలను ప్రోత్సహిస్తూ ఈ నెల 10 నుంచి 13 వరకు ఢిల్లీలోని రాజ్ భవన్‌లో విజ్ఞాన మేళా నిర్వహించారు. ఈ విజ్ఞాన మేళాలో మాంటిస్సోరి విద్యార్థిని దీప్తి సైంటిఫిక్ బ్యాగ్ అనే నమూనను ప్రదర్శించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి జితేందర్‌సింగ్ ప్రశంసలను అందుకుందని తెలిపారు. ఈ నమూనాతో రైతులు పండించిన పంటను వర్షాకా లంలో వర్షాల నుంచి ఏ విధంగా రక్షించుకోవచ్చునో వివరించారు. ఈ నమూనా రైతులకు ఎం తో ఉపయో గపడే విధంగా రూపొందించడంతో విద్యార్థినికి అరుదైన గౌరవం దక్కిందని పాఠశాల కరస్పా ండెంట్ , గైడ్ ఉపాధ్యాయుడు మురళీమోహన్, ప్రధానోపాధ్యాయురాలు పీ. నాగలక్ష్మిలు విద్యార్థినిని అభినందించారు.

రికార్డు స్థాయిలో వరి : మంత్రి



నారాయణపేట టౌన్ : తెలంగాణలో ముఖ్యమంత్రి వ్యవసాయ రంగాన్ని పండుగ చేశారని యాసంగి సీజన్లో తెలంగాణలో రికార్డు స్థాయిలో వరిపంటలు పండించారని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం , చైర్ పర్సన్‌గా పేట పట్టణం పళ్లవీధికి చెందిన మొసట్ జ్యోతి రాజు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్, పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిల సమక్షంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోలేని దిగుబడి తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించారని అన్నారు. ఇది కేసీఆర్ ఘనత అని కొనియాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సరైన సాగు నీటి ప్రాజెక్టులు లేక అనేక ఎకరాలలో భూములు బీడుగా మారాయని ఎద్దేవా చేశారు. 60 సంవత్సరాలు దాటిన చిన్న, సన్నకారు రైతులకు పెన్షన్లు ఇస్తామని చెప్పిన మోదీ యొక్క కేంద్ర ప్రభుత్వం ఇదివరకు అతిగతి లేదని విమర్శించారు. కృష్ణా నదిలో రాష్ట్రానికి సంబంధించిన నీటి వాటన్ని తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని విమర్శించారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధికి నిదర్శనం జాతీయస్థాయిలోవచ్చిన అవార్డులే నిదర్శనమని అన్నారు. నారాయణపేటకు జయమ్మచెరువుకు నీరందించే చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వవిప్ గువ్వలబాలరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఎక్కడ చూసినా బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఒక మహిళ ఏఎంసి చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయడం ఆనందకరమని అన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు మాట్లాడుతూ ఏఎంసీ మహిళలకు కేటాయించడం హర్షణీయమని సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, సీనియర్ నాయకులు మాజీ ఎస్ఎల్డిసి ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై శిక్షణ



ఊట్కూర్ : మండలకేంద్రంలోని మండల సమైక్య సంఘం కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్(ఎస్‌బీఎం)పై అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళప్ప, పీఓపీఆర్డీ వెంకటేశ్వర రెడ్డి , సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి , మహిళా సమాఖ్య నాయకులు,సభ్యులు, పంచాయతీకార్యదర్శులు,ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్‌అసిస్టెంట్ గోపాల్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



ఊట్కూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయిరాం సీపీఆర్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లా డుతూ ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి స్పృహ కోల్పోయిన, నీళ్ల తాగి పడిపోయినా, హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే ఆ వ్యక్తికి పునరుజ్జీవనం ఏ విధంగా చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ హబీబ్, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి,ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, పర్యవేక్షకులు మణిమాల, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు దివ్య, నాగమ్మ, రాజశ్రీ,ఆరోగ్య కార్యకర్తలు శారద, మంజుల, సుజాత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సొంతడబ్బులతో రోడ్డు నిర్మాణం



ధన్వాడ : పాతపల్లి నుంచి ఆవుసలోనిపల్లి రోడ్డుపై వెళ్తున్న రోడ్డుకు ఇరువైపుల పొలాల రైతులు సొంతడబ్బులతో ముళ్ల కంపతొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం బీటీ రోడ్డు వేయాలని కోరారు. రోడ్డుకు ఇరువైపుల ఏపుగా పెరిగిన ముళ్లకంపని తొలగించారు. ప్రభుత్వం తమకు రోడ్డు మంజూరు చేయాలని రైతులు కర్రెప్ప , ఎల్లప్ప, గోపాల్ , రైతులు కోరారు.

ఎర్తలకు నీరు ..

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో ఏటా విద్యుత్ ఎర్తలకు ఎండకాలంలో నీరు పోయటం జరుగుతుందని సర్పంచ్ మాల్ పటేల్ రవీందర్‌రెడ్డి తెలిపారు. నీరు పోయడంతో ఇంటికీ, పొలంలోని విద్యుత్ మోటర్లకి హైఓల్టేజ్, షార్ట్‌సర్క్యూట్, డబుల్ ఫేస్ రాకుండా అరికట్టవచ్చు అని అన్నారు. గ్రామంలోని ఆరు ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఎర్తలకు నీళ్ల పోయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులస్ హనుమంతు, ఆడం చాంద్ తదితరులు పాల్గొన్నారు.

'పల్లె పల్లెకు ఓబీసీ.. గడపగడపకు బీజేపీ'

మరికల్ : అభియాన్లో భాగంగా మరికల్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలేజయంతి సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. బీ జేపీ ఓబీసీ మండల అధ్యక్షుడు కే.సురేందర్ గౌడ్, ముఖ్యఅతిథిగా ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డె శ్రీరామ్, బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్,మండల ఉపాధ్యక్షుడు రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చెన్నయ్య, ఆనంద్, బోయరాములు పాల్గొన్నారు.

ఫూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత
- వైభవంగా జ్యోతిరావు ఫూలే జయంతి



ఇటిక్యాలలో..

ధరూర్ : ప్రముఖ సంఘసంస్కర్త, మహిళా విద్యకు పాటుపడిన ఫూలేని ఆదర్శంగా తీసువాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌక్ లో ఉన్న ఆయన విగ్రహానికి కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే అడుగుజాడలలో అందరం నడవాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిబా పూలే అందరికి ఆదర్శప్రాయుడని అన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల విద్య కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. మహిళా విద్యకు కృషి చేసిన పూలే బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్ సమావేశం హాలులో, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పూలే ఆశయాల సాధన కోసం ఐక్య పోరాటాలు.మహాత్మా జ్యోతిబాపులే ఆశయాల కోసం వివక్ష అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం ఐక్య పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి అన్నారు. జ్యోతిబా పూలే 197 వ జయంతి సందర్భంగా కృష్ణవేణి చౌరస్తాలో విగ్రహాన్ని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి రమేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ బీ ఎస్ కేశవ్, ఉత్సవ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నర్సింహా,గట్టన్న మాలిక్ పాషా మహబూబ్ పాషా ఈశ్వర్ దుబ్బన్న ఎస్ ఎఫ్ ఐ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్యశోధక్‌ను స్థాపించిన మహనీయుడు

కుల నిర్మూలనతో పాటు అణగారిన వర్గాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధకు సమాజ్ ను ఏర్పాటు చేసిన మహనీయుడు సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ధరూరు మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాలలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం, మహిళోద్ధరణకు కృషిచేసిన మహా మేధావి పూలే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి రామకృష్ణ,నాయకులు జమ్మన్న, మహాలింగప్ప, నాగేష్,రాములు, ధరూర్ కృష్ణ, నర్సింహులు, దరెప్ప, రాము, వెంకటన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.

మహనీయుల ఆశయసాదనకు కృషి చేయాలి

ఇటిక్యాల : మహనీయుల ఆశయసాదనకు కృషి చేయాలని మాజీ ఎంపీ మంద జగన్నాథం అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని ఇటిక్యాల మండలంలోని కొండేరులో మాజీ ఎంపీ మంద జగన్నాథం, మంద శ్రీనాథ్ స్వగృహంలో పూలేచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు డా. మంద జగన్నాథం మాట్లాడుతూ ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన సామాజిక తత్వవేత్త, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, కార్యాచ రణ స్ఫూర్తిదాయకమని అన్నారు.పూలే అందించిన స్ఫూర్తి తో అంబేద్కర్ స్వయంగా తన గురువుగా ప్రకటించు కున్నారని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేదిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. జూ పల్లి కృష్ణా రావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ క్రమ శిక్షణకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారన్నారు. 2018లో ఉమ్మడి పాలమూ రులోని14 నియోజకవర్గాల్లో ఓడిపోయింది కొల్లా పూర్ ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 2014 తర్వాత నాకు ,నా కుమారుడు మంద శ్రీనా థ్‌కి ఎలాంటి పదివి ఇవ్వకున్నాపార్టీ నమ్ముకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేస్తున్నామన్నారు. మంద శ్రీనాథ్ భవిష్యత్ చేసుకుంటామని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కొండేరుసర్పంచ్ వీరన్న, కొండేరు ఎంపీటీసీ బొట్టు వీరన్న, జింకలపల్లి రాంరెడ్డి, ఏకాంత్, బషీర్ మియా , రఘు, మంద యోహాను, రాజ్ కుమార్, ఏసన్న, పాల బీచుపల్లి, ఉపేంద్ర, బాలు, మోహన్, దిలీప్, అశోక్, బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం : ఎంపీపీ

మల్దకల్ : ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం అనిఎంపీపీ వై.రాజారెడ్డి అన్నారు. మండలంలోని బిజ్వారం గ్రామ రైతువేదికలో మహాత్మా జ్యోతిభాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు సర్పంచ్ లక్ష్మన్నలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బడుగు, బలహీనర్గాల హక్కులు,అస్పృశ్యత, అందరికీ సమానంగా చదువు దక్కా లనే ఆశయంతో సత్యశోధక్ సంస్థ ను స్థాపించి పోరాడిన గొప్ప యోధుడు పూలే అన్నారు.మహనీయుల ఆశయాలు, ఆలోచన విధానాల కోసం పనిచేసినప్పుడే మన మిచ్చే ఘనమైన నివాళి అన్నారు. నాడు స్త్రీలకు చదువు అందని సమయంలో పూలే సతీమణి సావిత్రీబాయి పూలేకు చదువు నేర్పించి స్త్రీలకు చదువు చెప్పేందుకు వారు పడిన బాధలు వర్ణణాతీతం అని అన్నారు. సామాజిక కార్యకర్త, న్యూస్ రిపోర్టర్ ఎస్.తిరుమలేష్ మాట్లాడుతూ విద్యా సామాజిక న్యాయంకోసం పోరాడిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతిభాపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆశన్న, వెంకటేష్,ఆయా కుల సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మారెప్ప, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మండల కార్యదర్శి కర్రెప్ప , ఎస్. బలరాం , నడిగడ్డ హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడు మహేష్ , పీ. నర్సిములు, ఫ్రాన్సిస్, గోపాల్ ,నారాయణ , వీఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమ యోధుడు పూలే

అలంపూర్ : విప్లవోద్యమ యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మండల విద్యా శాఖ అధికారి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం అలంపూర్ పట్టణ కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందున్న పూలే విగ్రహానికి సామాజిక సేవా సమితి కేవీపీఎస్, సీఐటీయూ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మహిళల విద్యకై పాఠశాలలు స్థాపించి మహిళల పునర్‌వివాహం కై అలు పెరగని పోరాటం చేశారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో డాక్టర్ లక్ష్మన్న, రాజు, వెంకట్రామయ్య శెట్టి, నాగ రాజు, నరసింహా, వెంకటస్వామి, నాగరాజు, అయ్యప్ప, బా బు, బలగం నాగరాజు, సిద్దయ్య,మాలిక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో......

అలంపూర్ మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలేజయంతి నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్ ,యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ , మండల అధ్యక్షుడు రాముడు, ప్రధానకార్యదర్శి రాముడు, జిల్లా కార్యదర్శి మద్దిలేటి,నాగరాజు, మాబుసాబ్,ఏ. వెంకటేష్, స్వరాజ్ బాబు,బీ వెంకటేశ్వర్లు, సుజ్ఞానం, ఆర్. జాన్సన్, బయన్న, కృష్ణ, హేమంత్ కుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

పూలే భావితరాలకు మార్గదర్శనం

ఊట్కూర్ : మహాత్మ జ్యోతిరావు పూలే భావితరాలకు మార్గదర్శనం అని నిడుగుర్తి ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని నిడుగుర్తి గ్రామ ఎంపీపీ ఎస్ పాఠశాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యా యుడు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను, అవమానాలను ఎదురించి ఆధునిక జీవితానికి మార్గం చూపిన సమ సమాజం నిర్మాత జ్యోతిరావు పూలే అని అన్నారు. నాడు తన భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి బా లికల విద్యకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. సత్యశోధక్ స్థాపించి సమాజంలో కొత్త మార్పుకు బీజం వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, ఆంజ నేయులు పాల్గొన్నారు.మండలంలోని చిన్న పొర్ల జెడ్పీహెచ్ఎస్‌లో పులే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటాన్ని పూలమాలలు వేసినివాళు లర్పించారు.ఉ ట్కూరులో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, సామాజిక కార్యకర్త నారా యణ, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మరికల్ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని సెలవు దినంగా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బహుజన సమాజ్ పార్టీ నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జీ బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మరికల్ మండల కేంద్రంలో సామాజిక విప్లవకారుడు, బహుజనుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ బహుజనులకు చదువు నిరాకరించిన ఈ దేశంలో పీడిత వర్గాలకు చదువు నేర్పిన మొట్టమొదటి గురువు జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు. పేదల కోసం దేశంలో పాఠశాలలు నిర్మించిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర య్య, బీఎస్పీ నాయకులు చెన్నయ్య, అశోక్, బాలదర్, శ్రీను, నర్సింహా, కృష్ణ, రమేష్, యుగేందర్, తేజ పాల్గొన్నారు.

మక్తల్ : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మా లలు వేసి నివాళు లర్పించారు. కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కన్వీనర్ డీ. చంద్రశేఖర్ మాట్లాడుతూ పూలే జయంతిని పండుగలా కాకుండా వారి ఆలోచనలు ఆచరించే విధంగాసమాజంలోని వికృతమైన రుగ్మతలను రూపుమాపే విధంగా చేయడమే పూలేకు నిజమైన నివాళి అన్నారు. మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జే.నర్సిములు, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్య దర్శి అనుబన్న విజయకుమార్,తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి , స్ఫూర్తి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ జుట్ల సుదర్శన్‌లు మాట్లాడారు. పూలే ఆలో చనలు సమాజంలో అమలు చేద్దామని ప్రతిజ్ఞ పూనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కర్రెమ్ కురుమయ్య, జుట్ల ఆనంద్, సహాయ కార్యదర్శి సదిరేపల్లి దినేష్, చందాపూర్ అశోక గౌడ్, అంబేద్కర్ యువ సంఘం కార్యవర్గ సభ్యులు ఎల్లిగండ్ల బాలప్ప, రాజు, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కొలిమి రాములు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకుడు జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ధరూర్‌లో..



అలంపూర్‌లో..



మక్తల్‌లో..



మరికల్‌లో..



గట్టులో..



ఊట్కూర్‌లో..



మల్దకల్‌లో..

ర్యాలీని విజయవంతం చేయాలి : జిల్లా అధ్యక్షుడు



మల్దకల్ : తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ జోగు లాంబ గద్వాల్ జిల్లా శాఖ అధ్యక్షుడు నాగరాజు అధ్వర్యంలో జిల్లా కేంద్రం గద్వాల్ లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఏప్రిల్ 16నపాత పెన్షన్ సాధన కోసం నిర్వహించే పెన్షన్ ర్యాలీ, పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ , జోసెఫ్, మునేప్ప ,హుస్సేన్ , ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి కుమార్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు – పాత పెన్షన్ పునరుద్ధ రణకు సీపీయస్ యూనియన్ చేసే కార్యక్రమాలపై వివరించారు. ఏప్రిల్ 16న ఆదివారం ఉదయం 9గంటల నుంచి గద్వాల్ జిల్లా కేంద్రం వైఎస్సార్ సర్కిల్ పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కాలినడకన పాత పెన్షన్ సాధన కోసం నిర్వహించే పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్‌కు డీఎస్పీ రంగస్వామి, గద్వాల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ చంద్రశేఖర్, గద్వాల్ పట్టణ సబ్ ఇనస్పెక్టర్ అబ్దుల్ షకూర్‌ను కలిసి ర్యాలీ అవశ్యకతను తెలిపారు.జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగి,ఉపాధ్యాయుడు బాధ్యతగా పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అవార్డులు, సన్మానం



మక్తల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో లయన్ ఎస్ రమేష్ రావు జోన్ చైర్మన్ అధ్యక్షతన ఏ ఆర్ ఎం ఫంక్షనల్‌లో జోన్ అడ్వై జర్ మీటింగ్, జోన్ సోషల్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోన్ పరిధిలోని ల యన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా' ,గుర్మిట్కల్ 'సేవా సదన్, ఉట్కూర్, షాహాపూర్, నారాయణపేట టౌన్ లయన్స్ క్లబ్స్ అధ్యక్షులు, కార్యద ర్శులు, కోశాధికారులు, మెంబర్షిప్ కమిటీ చైర్ పర్సన్, సర్వీస్ చైర్ పర్సన్స్ తో గత మాసంలో జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహి స్తూ జరగబోయే మాసాలలో పర్మినెంట్ ప్రాజెక్ట్ ఇతరత్రా కార్యక్రమాలపై చర్చించారు. గత మాసంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లయన్స్ క్లబ్ లకు లయన్ ఎస్. రమేష్ రావు జోన్ చైర్పర్సన్ చేతుల మీదుగా అవార్డులతో సన్మానించారు. సమా వేశానికి ముఖ్య అతిథులుగా లయన్ జూ లూరి రఘు డిస్టిక్ గవర్నర్, లయన్ వేణు గోపాల్ డిస్టిక్ క్యాబినెట్ కోశా ధికారి, లయన్ సురేష్ జిగ్నాని డిస్టిక్ సర్వీస్ చైర్పర్సన్, లయన్ సూర్య ప్రకాష్ డిస్టిక్ క్యాబినెట్ మెంబర్, లయన్ డాక్టర్ శ్రీరామ్ డిస్టిక్ కోఆర్డినేటర్, లయన్ బీ. కొండయ్య డిస్టిక్ హంగార్ ప్రోగ్రాం చైర్మన్, లయన్ ఏ రవికుమార్ క్యాబినెట్ సెక్రెటరీ, లయన్ అనుకొండ శ్రీనివాసులు డిస్టిక్ విజన్ చైర్పర్సన్, లయన్ యాలాల వీరేశం డిస్టిక్ చైర్పర్సన్, దూది బసవరాజ్ ,లయన్ వీ. నరేందర్, లయన్ కర్నే స్వామి , లయన్ అంబదాస్ రావు ,వివిధ క్లబ్ లకు సంబంధించిన అధ్యక్షులు లయన్ వై జనార్దన్ రెడ్డి, లయన్ నారాయణరెడ్డి, లయన్ తిరుమలేష్ కార్యదర్శి,సీనియర్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నూతనంగా రీజియన్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన లయన్ ఎస్ రమేష్ రావుని లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా గౌరవంగా సన్మానించింది.